క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. శాయంపేటలోని అవంతి స్కూల్ ప్రాంతంలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, శ్రీరామ హిల్స్, న్యూశాయంపేట బస్టాండ్ ప్రాంతంలో సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు, శ్రీరామకాలనీ ప్రాంతంలో సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు, రంగంపేట ఫీడర్‌లోని భద్రకాళి ఆలయం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగంపేట, ఎంజీఎం క్రాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు, రాంపూర్‌లోని రామకృష్ణ కాలనీ, జాతీయ రహదారి ప్రాంతంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ హనుమకొండ సర్కిల్ కార్యాలయం ఆవరణం, ఎన్పీడీసీఎల్ స్టోర్స్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నదీమ్ అర్షద్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం పరిశోధకుడు మహ్మద్ నదీమ్ అర్షద్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ కాటన్ మార్కెటింగ్ ఇన్ తెలంగాణ స్టేట్ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి నదీమ్ అర్షద్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య నర్సింహాచారి తెలిపారు. ఎకనామిక్స్ విభాగం ప్రొఫెసర్ సురేష్‌లాల్ పర్యవేక్షణలో నదీమ్ అర్షద్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

జాగ్రత్తలతో మధుమేహం దూరం

హన్మకొండ చౌరస్తా: ఆహార నియమాలు, జాగ్రత్తలు పాటిస్తే మధుమేహ వ్యాధిగ్రస్తులు సాధారణ జీవితాన్ని గడపొచ్చని డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. 'డయాబెటిస్ ఎగ్జిబిషన్ – ఎడ్యుకేషన్' అంశంపై హనుమకొండ చౌరస్తాలోని కేర్ డయాబెటిక్ సెంటర్‌లో ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు చౌరస్తాలోని సెంటర్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

చెన్నకేశవస్వామి కల్యాణం



మడికొండ: మడికొండలోని శివకేశవ ఆలయంలో చెన్నకేశవస్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు అనుముల నవీన్‌శాస్త్రి, వంశీకృష్ణ చార్యుల మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, శ్రీలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. వేడుకల్లో తాటిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, దొంతుల శంకర్‌లింగం, ఆలయ కమిటీ సభ్యులు తాటిరెడ్డి సుదర్శన్ రెడ్డి, పింగిళి రఘునాథరావు, గందె సురేష్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన స్వర్ణ




వరంగల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ వరంగల్ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ హైదరాబాద్‌లో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిస్థితితో పాటు వరంగల్ జిల్లా పార్టీ పరిస్థితులను రేవంత్‌రెడ్డికి వివరించినట్లు ఆమె తెలిపారు.

భద్రకాళిని దర్శించుకున్న సినీహీరో గోపీచంద్

ఖిలా వరంగల్: భద్రకాళి దేవాలయాన్ని సినీహీరో గోపీచంద్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళిని దర్శించుకున్న గోపీచంద్‌కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో బేటీ బచావో.. బేటీ పడావో



కాజీపేట రూరల్: బాపూజీనగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సమృద్ధి సుకన్య యోజన పథకంలో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌ను చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ టీచర్ వినోద పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ కవిత, రాజ్యలక్ష్మి, వనజ, పీఆర్‌ఐ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీపాదరావుకు నివాళి

కరీమాబాద్ : వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ స్పీకర్‌గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు కోల్ బెల్ట్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఎలక్షన్ సూపర్‌వైజర్ విశ్వనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో..

మామునూరు: మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, ఏసీ కమాండెంట్ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రన్న, రాజ్‌కుమార్, అశోక్, దయాశీల, సిబ్బంది పాల్గొన్నారు.



కరీమాబాద్ : శ్రీపాదరావు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి



ఖిలా వరంగల్: బెటాలియన్‌లో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న పోలీసులు

యూనియన్లు ఏర్పాటు చేయండి



డీడీ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం బాధ్యులు

హన్మకొండ చౌరస్తా: పాడిరైతుల సహకార సంఘాలతో యూనియన్లు ఏర్పాటు చేయాలని విజయ కాకతీయ పాడిరైతుల సంక్షేమ సంఘం, వరంగల్ బాధ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండలోని విజయ డెయిరీ వరంగల్ డీడీ ప్రదీప్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకు దేవేందర్ రావు మాట్లాడుతూ పాడిరైతుల భాగస్వామ్యంతోనే ములుకనూరు లాంటి మాక్స్ యాక్టులో ఏర్పాటైన సహకార డెయిరీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ సహకార సమాఖ్య (విజయ డెయిరీ) సైతం సహకార రంగంలో పాడి రైతుల భాగస్వామ్యంతో ఏర్పాటైందని అన్నారు. అయితే డెయిరీ నిర్వహణలో రైతుల భాగస్వామ్యం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో విజయ డెయిరీ అభివృద్ధి కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సమ్మయ్య, రత్నాకర్‌రావు, పరుచూరి నరేంద్ర, చరణ్ పటేల్, గోపాల్, మహేందర్ పాల్గొన్నారు.

నేడు కార్మిక నేత లింగన్న సంస్మరణ సభ



వరంగల్: కార్మిక నాయకుడు కూరపాటి లింగన్న సంస్మరణ సభను గిర్మాజీపేట చార్‌బౌళిలోని పద్మశాలి భవన్‌లో ఆదివారం సాయంత్రం ప్రింటింగ్, బైండింగ్ యూనియన్, మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్మిక నాయకుడు గంగుల దయాకర్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోచమ్మమైదాన్ జంక్షన్‌లో సంస్మరణ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుండా చంద్రమౌళి, డాక్టర్ కొంతం కృష్ణ, మాటేటి అశోక్, ఆకెన వెంకటేశ్వర్, పెరుమాండ్ల లక్ష్మణ్, గంజి సాంబయ్య, వెంగల సురేష్, అమృత, భిక్షపతి, జంగం సదానందం, బొప్పరాతి రమేష్, నాగవెల్లి వెంకటస్వామి, వనం కిరణ్, కొంతం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి డిమాండ్‌చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఎస్‌డీఎల్‌సీఈ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించటం లేదని ఎద్దేవాచేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ కేయూ అధ్యక్షుడు గణేష్, బాధ్యులు రంజిత్‌కుమార్, మత్రి మహేష్, ఉడుత గణేష్, సాగర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం



కాశిబుగ్గ: క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, వసుకల బాబు అన్నారు. ఓసిటీ స్టేడియంలో వడుప్సా వరంగల్ ఆధ్వర్యంలో రామా శ్రీనివాస్ మెమోరియల్ వడుప్సా కరస్పాంటెండ్స్ స్పోర్ట్స్ మీట్ క్రికెట్ మ్యాచ్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప సేవాగుణం కలిగిన రామా శ్రీనివాస్ పేరు మీద స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌ఓ సత్యవాణి, వడుప్సా వరంగల్ జిల్లా ప్రతినిధులు ఆడెపు శ్యామ్, అంకం వీరాస్వామి, బిల్ల రవి, ఠాగూర్ జ్ఞానేశ్వర్, కూచన క్రాంతికుమార్, వెంకటేశ్వరావు, శ్రీధర్, చక్రపాణి, వెంకటేశ్వర్లు, రవీందర్, సతీష్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి



మాట్లాడుతున్న మంద కుమార్‌మాదిగ

కాజీపేట అర్బన్: పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు వరంగల్ ఎంపీ టికెట్‌ను మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. హంటర్‌రోడ్డులోని దీన్‌దయాళ్ నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అధికంగా మాదిగ జనాభా ఉందని అన్నారు. ఈక్రమంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే టికెట్ కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ, దినేష్, సురేందర్, శివ, కిరణ్, సూరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

హసన్‌పర్తి: ప్రతీ విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇస్తారి ఆకాంక్షించారు. ఎర్రగట్టు గుట్ట సమీపంలోని ఆదిత్య పాఠశాలలో శనివారం సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు దూసుకెళ్తోందని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణన్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు రజితారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. భరోసా కల్పిస్తూ..

- 4వ డివిజన్‌లో ఎమ్మెల్యే నాయిని పర్యటన

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని 4వ డివిజన్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం పర్యటించారు. డివిజన్‌లోని పెద్దమ్మగడ్డ, జ్యోతిబసునగర్ కాలనీ, యాదవ నగర్ ప్రాంతాలను సందర్శించారు. ప్రజల సమస్యలను ఆలకిస్తూ ఎందుకు సమస్యలను పరిష్కరించడం లేదంటూ వెంటే ఉన్న అధికారులను ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందించి తనకు నివేదిక అందజేయాలని వారికి సూచించారు. పెద్దమ్మగడ్డలో అంబేడ్కర్ భవన్ నిర్మించాలని కోరగా, త్వరలోనే అమలు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం యాదవనగర్‌లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.



అధికారులను వివరణ కోరుతున్న ఎమ్మెల్యే

డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

సీనియర్ సిటిజన్లకు జిల్లా కేంద్రంలో విశ్రాంతి భవనం, డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను శనివారం కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంటర్‌రోడ్డులోని సైన్స్ సెంటర్‌ను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు దామర నర్సయ్య, తేరాల యుగేందర్, సత్యనారాయణ, సాంబయ్య, మార్క రవీందర్, మేకల వెంకటయ్య పాల్గొన్నారు.

ఆయుష్ ఫార్మసీ ప్రారంభం

కాజీపేట: 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో ఆయుష్ ఫార్మసీని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఖుస్రూపాషా, ఫార్మసీ నిర్వాహకులు సయ్యద్ ఫర్వేజ్, అఫ్జల్, జి.రమేష్, అప్సర్, ఎండీ.గౌస్ పాల్గొన్నారు.

జగన్మోహన్‌రావుకు ఘన సన్మానం



జగన్మోహన్‌రావును సన్మానిస్తున్న ప్రతినిధులు

హన్మకొండ అర్బన్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉమ్మడి వరంగల్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కోఆర్డినేటర్ అన్నమనేని జగన్మోహన్‌రావును ఉమ్మడి జిల్లా పరిధిలోని గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. కలెక్టరేట్ ఆవరణలోని గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో గెజిటెడ్ అధికారుల సంఘం పాత్ర కీలకమన్నారు. ఉద్యమంలో ముందువరుసలో ఉండి పోరాడిన జగన్మోహన్‌రావుకు సంఘం రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం పలు జిల్లాల నాయకులు మురళీధర్‌రెడ్డి, అమ్జద్ అలీ, ఫణికుమార్, సామ్యూల్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, రామిరెడ్డి, పెద్ది ఆంజనేయులు, డీసీఓ సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

భయంవీడి పరీక్షలకు సిద్ధం కావాలి

కాశిబుగ్గ: విద్యార్థులు భయంవీడి ధైర్యంగా పరీక్షలకు సిద్ధం కావాలని సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ సూచించారు. కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో పదవ తరగతి విద్యార్థులకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ, భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేరణ (అవగాహన సదస్సు) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికతో చదివితే పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజేంద్రప్రసాద్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, అజయ్‌బాబు, యాకుబ్ పాషా, సంపత్, శ్రీవాణి, సునీతదేవి, సరోజినీదేవి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అశోక్

రాము స్మారక క్రికెట్ టోర్నీ విజేత బీబీ దర్గా



విజేత ట్రోఫీని అందుకుంటున్న బీబీ దర్గా జట్టు

వరంగల్ స్పోర్ట్స్: రాము మిత్రమండలి ఆధ్వర్యంలో ఆరురోజులుగా హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న మాజీ మంత్రి తక్కళ్లపల్లి పురుషోత్తంరావు తనయుడు రాము స్మారక టోర్నమెంట్ శనివారం సాయంత్రం ముగిసింది. ఫైనల్‌కు బీబీ దర్గా, తోట లయన్స్ జట్లు చేరుకోగా, బీబీ దర్గా జట్టు 6వికెట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచింది. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, క్రీడాకారుడు జయచందర్, ఒయాసిస్ విద్యాసంస్థల అధినేత పరంజ్యోతి, డాక్టర్ లక్ష్మీప్రసాద్, రాము మిత్రమండలి సభ్యుడు విక్రమ్‌రావు, టోర్నమెంట్ కన్వీనర్ బండారి ప్రభాకర్, మట్టెడ కుమార్, టీసీఏ సభ్యులు తాళ్లపెల్లి జయపాల్, విజయ్, సాగర్, అస్లాం, షాకీర్, వెంకట్, సదానంద్, కోచ్ అఫ్జల్, సుమన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

విద్యారణ్యపురి: అంబేడ్కర్ యువజన సంఘం బాధ్యులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణలత సూచించారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నూతన కమిటీ బాధ్యులకు సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

స్త్రీ ఎదుగుదలతోనే దేశాభివృద్ధి

మామునూరు: పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని టీఎస్ఎస్పీ కృష్ణవేణి హైస్కూల్ ఎండీ శ్రీనివాస్ అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో 'సమాజంలో మహిళల పాత్ర'పై శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

నేషనల్ లెవల్ కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ఖిలా వరంగల్: ఉత్తరప్రదేశ్‌లోని స్వామి వివేకానంద సుభార్తి యూనివర్సిటీలో ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యునివర్సిటీ నేషనల్ సౌత్‌జోన్ లెవల్ కిక్ బాక్సింగ్ పోటీలకు వరంగల్ ఎస్ఆర్ యూనివర్సిటీ బీటెక్ విద్యార్థులు శివనగర్‌కు చెందిన కల్లెపు సతీష్ చంద్ర, చెల్పూరి రాహుల్ ఎంపికయ్యారు. రాష్ట్రజట్టులో వరంగల్ విద్యార్థులకు స్థానం లభించిందని కిక్ బాక్సింగ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కరాటే ప్రభాకర్ తెలిపారు.

ఐడియా హాకథాన్‌లో విద్యార్థినుల ప్రతిభ

హసన్‌పర్తి: కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐడియా హాకథాన్ –3.0లో అన్నాసాగరంలోని సుమతిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా 395 వినూత్న ఆలోచనలు ఎంపిక కాగా, అందులో 'ఎన్‌కౌంటర్ ది కార్డియాక్ అరెస్ట్' 'సెక్యూరిటీ సేఫ్ పోల్స్' 'బ్రేస్‌మెంట్' అనే మూడు ఆలోచనలు సుమతిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి తెలిపారు.

ప్రిన్సిపాల్ జ్యోతికి సన్మానం

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతల స్వీకరించిన ప్రొఫెసర్ జ్యోతి, పరీక్షల నియంత్రణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ నర్సింహాచారిని కాకతీయ యూనివర్సిటీలోని ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగంలో విభాగం అధిపతి ప్రొఫెసర్ పెద్దమల్ల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పలువురు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, పరిశోధకులు పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యుల అభినందన

కేయూ క్యాంపస్: ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జ్యోతిని పాలకమండలి మాజీ సభ్యుడు, ప్రభుత్వ పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ డీటీ.చారి, రేణుక, శిరీష అభినందించారు.

కేయూ అకడమిక్ డీన్‌గా బాధ్యతల స్వీకరణ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ అకడమిక్ డీన్‌గా కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ హనుమంతు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ఉన్న హనుమంతును అకడమిక్ డీన్‌గా నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

ఖిలా వరంగల్: తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన వరంగల్ ఫోర్ట్‌రోడ్డుకు చెందిన డాక్టర్ నరేష్‌కుమార్‌ను నేషనల్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ మైదం రాజు, జనరల్ సెక్రటరీ మోహన్‌రావు, డాక్టర్ సంపత్‌కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో గోదాదేవి, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు ఆహ్వాన పత్రికలను ఆలయంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్ కుమార్‌గౌడ్, కెప్టెన్ వడ్డెపల్లి నరేందర్ పాల్గొన్నారు.

జూడో క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ

కాశిబుగ్గ: వరంగల్ ఓసిటీ స్టేడియంలోని ఖేలో ఇండియా జూడో సెంటర్ జూడో క్రీడాకారులకు క్రీడాదుస్తులను వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, ఖేలో ఇండియా జూడో కోచ్ లింగమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.

రిటైల్ డీలర్లు ఈపీఎస్ సేల్స్ చేయాలి

వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రిటైల్ డీలర్ల సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. వరంగల్ మండల వ్యవసాధికారి విజ్ఞాన్ హాజరై మాట్లాడుతూ రిటైల్డ్ డీలర్లు ఈపీఓఎస్ సేల్ చేపట్టాలని సూచించారు.

బీఆర్ఎస్‌కు మాజీ కార్పొరేటర్ రాజీనామా

కాజీపేట అర్బన్: బీఆర్ఎస్ పార్టీకి కడిపికొండ గ్రామానికి చెందిన మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ, ఆమె భర్త బస్కె కృష్ణ రాజీనామా చేశారు. ఈమేరకు తమ రాజీనామా పత్రాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శనివారం అందజేసినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

హన్మకొండ అర్బన్: మానసిక దివ్యాంగ చిన్నారుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని బీజేపీ తెలంగాణ అధికార ప్రతినిధి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కృష్ణప్రసాద్ తన జన్మదిన వేడుకలను శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నదానం చేశారు.

కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

కేయూ క్యాంపస్: హనుమకొండ నగరంలో అనుమతి లేకుండా నడుపుతున్న ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల బాధ్యులు కోరారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ అర్బన్: రూ.5వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి సంఘం ప్రతినిధులు కోరారు. ఈమేరకు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో శనివారం కలిసి వినతిపత్రం అందించారు.

నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

ఎంజీఎం: తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా సుధామణి, ప్రధాన కార్యదర్శిగా సంపూర్ణ, కోశాధికారిగా స్వరూపరాణి, ఉపాధ్యక్షులుగా ప్రమీల, కవిత, ఉమ, లక్ష్మీకాంతం, విష్ణుకుమార్, అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమాదేవి, పుష్పవతి, సుభాషినిని ఎన్నుకున్నారు.

మొదటి తారీఖునే జీతంపై హర్షం

ఎంజీఎం: మొదటి తారీఖునే జీతాలు జమ కావడంపై ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బాలసముద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పిల్లి సాంబశివరావు, ఐఎన్‌టీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఖిలా వరంగల్: నాటిన ప్రతీమొక్కను కాపాడాలని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, వరంగల్ మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య సూచించారు. ఈమేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం పలు మొక్కలు నాటారు.